ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం । 17 । మే । 2024    పేజీలు: 7


## వేసవిలో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలి

చెల్లింపులలో జాప్యం వద్దు. అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక.



6

# గెలుపుపై... ఎవరి ధీమా.. వారిదే

నిడమనూరు,మే16(ప్రజాజ్యోతి):తెలంగాణలో లోక్‌సభ పోలింగ్ నువ్వా నేనా అన్నట్లు సాగిన త్రిముఖ పోరులో విజయం ఎవరిదనే చర్చ అన్ని రాజకీయ పార్టీల్లో నడుస్తుంది. అన్ని పార్టీలు ఫలితాల పట్ల ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని గత నవంబర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అదృష్టం కాదని నిరూపిస్తామని కాంగ్రెస్ నేతలు ధీమాగా చెబుతుంటే, బీజేపీ మాత్రం మూడవసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని అందుకు తెలంగాణ ప్రజలు అండగా ఉంటారన్న ధీమాను వ్యక్తం చేస్తుంది. బీఆర్ఎస్ పార్టీ సైతం అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయినప్పటికీ ఈసారి ప్రజలు పార్లమెంట్‌లో అవకాశం ఇస్తారన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్‌కు సానుకూల పరిస్థితులు...**

తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అటు పార్టీ నేతలు సైతం కాంగ్రెస్‌కు 10 నుంచి 12 సీట్లు దక్కే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం, నల్లగొండ, భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, ఆదిలాబాద్, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, చేవెళ్ల సీట్లలో కాంగ్రెస్ ఖచ్చితంగా గెలుస్తుందని పార్టీ వర్గాలు అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌ను వదిలేస్తే.. సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, మల్కాజ్‌గిరీ సీట్లలో ప్రత్యర్థి పార్టీలతో గట్టిపోటీని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరీ సీట్లలో ఓటర్లు సహజంగా అధికార పార్టీకి మొగ్గు చూపుతారని, ముస్లిం మైనార్టీలూ కాంగ్రెస్ అభ్యర్థులకే మద్దతుగా నిలిచిన నేపథ్యంలో రెండూ తమకే దక్కుతాయని కూడా అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం పనితీరు పట్ల ఉన్న సానుకూలత, బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందన్న ప్రచారాలకు తోడు రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనార్టీల్లో మెజారిటీ

..మిగతా 2లో



## పట్టభద్రులు ఆశీర్వదిస్తే పెద్దల సభలో ప్రజా గొంతుకనవుతా

**నిరుద్యోగుల ఉద్యోగుల సమస్యలు తీర్చేందుకుకృషి చేస్తా**

**కెటిఆర్ బ్లాక్ మెయిలర్లు నువ్వు,మీ అయ్యనే**

**ఆత్మీయ సమావేశంలో తీన్మార్ మల్లన్న**

మిర్యాలగూడ, మే 16, ( ప్రజా జ్యోతి ): పట్టబద్రులు ఓటుతో ఆశీర్వదిస్తే... పెద్దల సభలో సమస్యలు తీర్చే ప్రజా గొంతుకనవుతానని నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ( చింతపండు నవీన్)అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ హాల్లో స్థానిక శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లు గా బి ఆర్ఎస్ ప్రభుత్వం

..మిగతా 2లో

## తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిపించండి

– ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



హాలియా,మే16(ప్రజా జ్యోతి) : నల్లగొండ – ఖమ్మం – వరంగల్ పట్టబద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సూచించారు. గురువారం హాలియా మున్సిపాలిటీ లోని లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగుల పట్ల 10 సంవత్సరాల నుంచి నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న ని కొనియాడారు.నిరుద్యోగులు ఒప్పంద ఉద్యోగులు ఉద్యోగులు మే 27న

..మిగతా 2లో

## ధాన్యానికి బోనస్ పై కాంగ్రెస్ మాట తప్పిందంటూ... బిఆర్ఎస్ నిరసన

అన్ని రకాల ధాన్యానికి బోనస్ 500 కల్పించాలి – మాజీ ఎమ్మెల్యే తిప్పన



2



## పట్టభద్రులు ఆశీర్వదిస్తే పెద్దల సభలో ప్రజా గొంతుకనవుతా

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నిత్యం ప్రజా గళం వినిపించానని, ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ఎదురొడ్డి పోరాడానని అన్నారు. ఇప్పుడు చట్టసభల్లో ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. పట్టబద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. జి. డి నెంబర్ 317లో జరిగిన పొరపాట్లను సరిచేసి బదిలీ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులను వెంటనే వారు కోరుకున్న ప్రాంతానికి ప్రాధాన్యత క్రమంలో బదిలీ జరిగేలా చేస్తానన్నారు.నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా చేసి, నాలుగు డీఏలను వెంటనే రిలీజ్ జరిగేలా జీవో జారీ చేసేలా ప్రభుత్వ తో మాట్లాడే కృషి చేస్తానన్నారు. ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే రిలీజ్ చేసి వారి వారి ఖాతాలలో జమ అయ్యేలా చేయడంతో పాటు, క్యాష్ లెస్ హెల్త్ కార్డులు జారీచేసి అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు అమలు జరిగేలా కృషి చేస్తానన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకారం ఖాళీలను గుర్తించి వెంటనే భర్తీ అయ్యేలాచూస్తానని, పెన్షనర్స్ కి సంబంధించి కమిటేషన్ 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు కుదించేందుకు చర్యలు తీసుకునెలా ప్రయత్నిస్తానని, 50 శాతం ఫిట్మెంట్ తో వెంటనే పిఆర్సి అమలుకు కృషి చేస్తానని అన్నారు. ఓడిపోయిన ఫ్రస్టేషన్లో ఇటీవల టిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ తనపై,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బ్లాక్మెయిలర్లు అంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని, నిజమైన బ్లాక్మెయిలర్లు కేటీఆర్, ఆయన తండ్రి కెసిఆర్ లేనని అన్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో వారి బండారం అంతా బయటపడుతుందని అన్నారు. ఇప్పటికే చెల్లి కవిత లిక్కర్ స్కామ్ లో జైలు పాలైన సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరిని కార్యకర్తలు స్వయంగా కలిసి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించాలని కోరారు. 90 శాతం పట్టభద్రుల ఓట్లు పోలయ్యేలా కాంగ్రెస్ క్యాడర్ ప్రయత్నించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,గాయం ఉపేందర్ రెడ్డి,దామరచర్ల ఎంపీపీ ధీరావత్ నందిని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడ బోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిపించండి

**మొదటి పేజీ తరువాయి...**

జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సీల్పి నేత కుందూరు జానారెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిది కొండేటి మల్లయ్య,జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మాల అరుణ సత్యనారాయణ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు యడవల్లి రంగ సాయి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, జడ్పీటీసీలు నందికొండ రామేశ్వరీ, అబ్బిడి కృష్ణారెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,అంకతి సత్యం,ముంగి శివ మారయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, మహమ్మద్ మజహారుద్దీన్, నకిరేకంటి సైదులు మాదిగ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపుపై... ఎవరి ధీమా.. వారిదే

**మొదటి పేజీ తరువాయి...**

ఓటర్లు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవడడంతో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సానుకూల పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషించుకుంటున్నారు పార్టీ నాయకులు.

**-బిఆర్ఎస్,బిజెపి లు సైతం...**

ఇక ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, కనీసం ఆరు స్థానాల్లో గెలుపు తథ్యమని భావిస్తోంది. అధికార కాంగ్రెస్ వైఫల్యాలు, కేంద్రంలో బీజేపీ తెలంగాణకు ఏమీ చేయడం లేదన్న అంశాలే ప్రధాన ఎజెండాగా బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించింది. వీరు మెదక్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, కరీంనగర్, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి లోకసభ స్థానాలు గెలుస్తామని ఆశలు పెట్టుకున్నారు. బీజేపీ సైతం రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు తామే సాధించబోతున్నామని ఆ పార్టీ నేతలు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం పెరుగుతోందని, తమకు అనుకూలిందని.. పైగా మోదీ క్రేజ్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ పనిచేసిందని బీజేపీ నేతలు విశ్లేషించుకుంటున్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఇచ్చినటువంటి హామీలను 10 ఏండ్లలో అమలు చేయకపోగా మరోమారు అధికారంలోకి వస్తే రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందన్న వాదనను తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లింది. పైగా రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు నేరుగా బీజేపీకి ఓటు వేయాలని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారని తెలంగాణలో బీజేపీ మెజార్టీ సీట్లు గెలుచుకునేందుకు బీఆర్ఎస్‌తో ఒప్పందం కుదిరించుకుందన్న కాంగ్రెస్ వాదన గ్రామాలలో బలంగా పోయిందని అభిప్రాయపడుతున్నారు. అంతేగాక కేంద్రంలో సైతం ఇండియా కూటమి అధికారం చేపడుతుందన్న ధీమాను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు భావిస్తున్నారు. తెలంగాణలో మాదిగలకు, బీసీలకు ప్రాధాన్యత ఇవ్వలేదనే చర్చను ఎమ్మార్పీఎస్, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అసమ్మతి నేత మాజీ మంత్రి మోత్కుపల్లితో పాటు పలువురు సామాజికవేత్తలు, విస్తృతంగా ప్రచారం చేశారు. వీళ్ళు చేసిన ప్రచారం బీజేపీకి కొంత అనుకూలంగా ఉండి కొంత శాతం ఓటర్లు అటువైపు మొగ్గు చూపినట్టు అర్థమవుతుంది. మొత్తంగా కేంద్రంలోని మూడవసారి బీజేపీ అధికారంలోకి రావాలని గట్టిగా ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఇండియా కూటమి అదే తరహాలో ప్రయత్నం చేసింది. భారతదేశంలోని ప్రజాస్వామ్యం వైపు, మార్పు వైపు తెలంగాణ ప్రజలు ఆలోచిస్తున్నట్లుగా ఫలితాలు ఉంటాయని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నప్పటికీ ఫలితాలు ఎలా ఉంటాయో.. జూన్ 4న మనకు తేటతెల్లం అవుతుంది.

## ధాన్యానికి బోనస్ పై కాంగ్రెస్ మాట తప్పిందంటూ... బిఆర్ఎస్ నిరసన

**అన్ని రకాల ధాన్యానికి బోనస్ 500 కల్పించాలి - మాజీ ఎమ్మెల్యే తిప్పన**



మిర్యాలగూడ, మే 16, ( ప్రజా జ్యోతి ): అధికారంలోకి రావడం కోసం రైతులు పండించిన ధాన్యానికి ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందంటూ గురువారం మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా సాగర్ రోడ్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఏరు దాటేంతవరకు ఓడ మల్లయ్య.... ఒడ్డు చేరగానే బోడ మల్లయ్య అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు రైతు పండించిన ప్రతి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని గొప్పలు చెప్పి అధికారంలోకొచ్చిన రేవంత్ సర్కార్ గద్దెనిక్కిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. తాజాగా సన్నరకం ధాన్యానికి మాత్రమే బోనస్ ధర కల్పింస్తామని చెప్పటం కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరిని బయటపెడుతుందన్నారు. కాలం కలిసి రాని ప్రస్తుత తరుణంలో ఎంతో శ్రమకోర్చి రైతులు ధాన్యం పండిస్తే ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రేవంత్ సర్కార్ రైతాంగం పట్ల అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో రైతులు మోసపోయే పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని అన్ని రకాల ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతాంగం పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, దామరచర్ల జడ్పిటిసి ఆంగోతు లలిత హాథిరామ్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, పెండ్యాల పద్మ, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, వెలిశెట్టి రామకృష్ణ, కరీం, పూనాటి లక్ష్మీనారాయణ, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, సాదినేని శ్రీనివాస్, దుర్గాప్రసాద్, కోదాటి రమ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రకాల ధాన్యానికి బోనస్ కల్పించాలి

**ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**



హాలియా, మే 16 (ప్రజాజ్యోతి): రైతులు పండించిన అన్ని రకాల ధాన్యానికి ప్రతి క్వింటాకు 500 బోనస్ ధర కల్పించి కొనుగోలు చేయాలని నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు.గురువారం హాలియా పట్టణంలోని ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నిర్వహించిన రైతు నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి హాజరై రైతులతో కలిసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎంపీ కోటిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు పండించిన ప్రతి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ గద్దెనెక్కిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తాజాగా సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ ధర కల్పిస్తామని చెప్పడం కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి బయటపడిందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర తోపాటు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతాంగం పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,తిరుమలగిరి (సాగర్) మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య,జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బివి రమణ రాజు,కౌన్సిలర్ నల్లగొండ సుధాకర్,సురభి రాంబాబు,మహిళా అధ్యక్షురాలు గడ్డం రమణ,బండి రమేష్, మద్దిమడుగు మార్క్,బెజవాడ కృష్ణ,మాతంగి కాశయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాల్వపల్లి లో యాసంగి వరి పంట అదిక దిగుబడి అంచనా ప్రయోగం

రాజాపేట, మే 16 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 72 లో యాసంగి వరి పంట దిగుబడి పంట కోత ప్రయోగం గురువారం నిర్వహించారు., ఇట్టి పంటకోత ప్రయోగంలో 5 మీటర్ల వెడల్పు, 5 మీటర్ల పొడవులో వరి పంట కోత నిర్వహించగా 8కేజీల 20 గ్రాముల దిగుబడి వచ్చినట్లు తెలిపారు, యాసంగి వరి దిగుబడి అంచనాలను రూపొందించడానికి ఇట్టి పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయన్నారు . ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు , జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ , డిప్యూటీ తహసీల్దార్ ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి , మండల గణాంక అధికారి శ్రీకాంత్ రెడ్డి,



వ్యవసాయ విస్తరణ అధికారి భవ్యత , రైతు ఇంజ అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నాగారం మే 16 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలోని వర్ధమనుకోట గ్రామ శివారులో ఎర్రగడ్డ ప్రాంతం లో ట్రాన్స్ ఫార్మర్ తగిలి విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సంగు లచ్చయ్య అనే రైతు కు చెందిన ఎద్దు ఆదివారం మేత మేయడానికి వెల్లి ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్ళగా ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ తీగలు తగిలి షాక్ తగలడంతో అక్కడికి అక్కడే మృతి చెందింది.దిని విలువ సుమారు 95000 వేలు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఆర్థిక సాయం అందజేత

**కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపి**

పెన్‌పహాడ్ ప్రతినిధి మే 16 (ప్రజా జ్యోతి): మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత లింగాల గ్రామంలో బుర్రి లింగయ్య మరణించగా వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోపి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 10,000/- (పదివేల రూపాయాలు) ఆర్థిక సహాయాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ఆడపిల్లల పెండ్లి ఖర్చులకు సహకారం అందిస్తూ, గ్రామంలో ఎవరైనా మరణించిన ఆ కుటుంబాలకు



అండగా నేనున్నా అంటూ వారికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు జూకూరి గాంధీ, లోడంగి లింగయ్య, సైదులు, సైదులు,లింగయ్య, మామిడి చంద్రం, మేకల సైదులు, యడవెల్లి మనోజ్,రణపంగ చరణ్ రాజు, విద్యాసాగర్, రంజిత్, శేఖర్ పాల్గొన్నారు.



# నమిలలో 1993 - 94 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపేట, మే 16 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలం నమిల హై స్కూల్ 1993 - 94 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం జరుపుకున్నారు. యాదగిరిగుట్ట రెడ్డి సత్ర భవనంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు . 30 సంవత్సరాల తర్వాత మరోసారి కలసి కార్యక్రమాన్ని జరుపుకోవాలని ఉద్దేశంతో కుటుంబ సభ్యులతో పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. చదువుకున్న సమయంలో తీపీ జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరొక్కసారి గుర్తు చేసుకుని కృతజ్ఞతలు చెప్పారు. ఉపాధ్యాయుడు ఉప్పల రమేష్ ద్వారా జ్ఞాపకలను అందుకున్నారు. శాలువాతో సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. హాజరైన ప్రతి విద్యార్థి మాట్లాడుతూ విద్యార్థి దశ ప్రస్తుత జీవిత విధానం గూర్చి తెలియజేశారు. విద్యార్థి దశ మరచిపోలేనిదని, కన్న ఊరు, తల్లిదండ్రులు, పాఠశాల, గురువులు ఎల్లప్పుడూ గుర్తుంటారని వారన్నారు. అందరూ కలిసి సామూహికంగా భోజనాలు చేసారు.

# ఇళ్ల మధ్యలో ఉన్న రైస్ మిల్లు నిర్మాణంను నిలిపివేయాలి

**చిలుకూరు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు**

చిలుకూరు మే 16 (ప్రజా జ్యోతి): పాత చిలుకూరులో ఇళ్ల మధ్యలో నిర్మాణం చేస్తున్న రైస్ మిల్లు నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ ఆ ప్రదేశం చుట్టుపక్కల ఆస్తులు పలువురు గురువారం తహసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఇళ్ల మధ్యలో ఉన్న రైస్ మిల్లు వలన వచ్చే దుమ్ము, ధూళి, పొగ, పొట్టు వలన తమకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఈ విషయంపై విచారణ చేసి రైస్ మిల్లు నిర్మాణ పనులు నిలిపివేసి, రైస్ కు అనుమతి ఇవ్వవద్దని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎంపీడీవో కు, గ్రామపంచాయతీకు, పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల బోయిన వెంకటి, యరగాని సైదులు, యరగని నాగయ్య, మేకపోతుల శ్రీను, పవన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి: తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మే 16 (ప్రజా జ్యోతి): ఈనెల 19న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ లో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇట్టి సమావేశానికి మండలంలోని పట్టభద్రుల ఓటర్లు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రజాక్, విష్ణువర్ధన్ రెడ్డి, గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, మెండే సురేష్, వీరయ్య, రాములు, వెంకన్న, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పండుగలు ఆధ్యాత్మికతకు చిహ్నాలు - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మే 16, ( ప్రజా జ్యోతి ): గ్రామీణ పండుగలు ఆధ్యాత్మికతకు, ఐకమత్యానికి చిహ్నాలుగా ఉంటాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ )అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం బెట్టే తండ లో బొడ్రాయి పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గిరిజన మహిళా కోలాట బృందం ఘనంగా స్వాగతం పలికారు.శాలువాతో ఘనంగా సత్కరించారు. నాభి శిల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామస్తులు అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ, కొర్ర నాగు నాయక్, ధనావత్ సిద్దు నాయక్,లావురి సైదా నాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# విద్య వైద్యం న్యాయం చాలా కాస్ట్లీ అయినవి

**మాజీ రాజ్య సభ సభ్యులు యలమంచిలి శివాజీలి**



కోదాడ టౌన్ మే 16( ప్రజా జ్యోతి): విద్య వైద్యం న్యాయం కూడా ప్రస్తుతం చాలా కాస్ట్ లి అయినవి అని మాజీ రాజ్యసభ సభ్యులు ఎలమంచిలి శివాజీ అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ పాండురంగారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు విద్య వైద్యం న్యాయం పేదలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలి అన్నారు. మోడీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాడని ప్రజలు అనుకుంటున్నారు కానీ ఏమీ మార్చలేడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది అన్న ప్రశ్నకు ప్రస్తుతం ఏమి చెప్పలేమని దాటా వేశారు. 20 సంవత్సరాలుగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. ప్రభుత్వాలు ఉచితాలు తగ్గించాలి అని, పేద ప్రజలకు విద్యా వైద్యం న్యాయం అందేలా చూడాలి అని అవి అందించే ప్రభుత్వాలకు మనుగడ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, అడ్వకేట్ మేకల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# తక్కెళ్ళపాడు లో అక్రమ ఇసుక నిల్వలపై అధికారుల దాడి, ఇసుక డంపులు సీజ్

మిర్యాలగూడ, మే 16, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో గురువారం అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపుల పై అధికారుల బృందం దాడులు నిర్వహించి సీజ్ చేశారు. ఇసుకకు భారీ డిమాండ్ ఉండటంతో రాజకీయ నాయకుల అండతో, అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి కొందరు ఏళ్ల తరబడి అక్రమంగా ఇసుక రవాణా నిర్వహిస్తున్నారు. తక్కెళ్ళపాడు గ్రామ శివారులలో సమీపంలోని మూసీ నది నుండి రేయింబవళ్ళు భారీ ఎత్తున కొందరు ఇసుకను నిలువ చేశారు. ఈ విషయంపై కొందరు నేరుగా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ దాసరి



హరిచందన ఆదేశాల మేరకు మిర్యాలగూడ ఆర్డీవో జి. శ్రీనివాసరావు, జిల్లా మైనింగ్ ఏడి జాకోబ్ ల ఆధ్వర్యంలో పోలీస్, రెవిన్యూ, మైనింగ్ అధికారులు గ్రామానికి చేరుకొని పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దాదాపు 160 ట్రిప్పుల 10 ఇసుకడంపులను గుర్తించి సీజ్ చేశారు. ఇసుక డంపులు అక్రమంగా నిలువచేసిన సంబంధిత వ్యక్తుల వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక నిలువచేసిన, రవాణా చేసిన చట్ట ప్రకారం తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ హరి బాబు, ఆర్ ఐ సత్యనారాయణ, రూరల్ ఎస్సై నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

**–ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్**

నాంపల్లి, మే,16(ప్రజాజ్యోతి): కోర్టు పరిధిలో ఉన్న ఉద్యోగుల భవనంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను నిలిపివేయాలనీ ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు గేర నర్సింహ, గాదెపాక రామచంద్రం మరియు సిలువేరు నారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండలంలో భవన స్థలం దగ్గర విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ చౌరస్తాలో గల ఆల్ ఎంప్లాయిస్ భవనంలో అక్రమ కట్టడాలను చేపడుతున్న వారి పైన చర్యలు తీసుకోవాలని, ఆ భవన స్థలం కోర్టు పరిధిలో ఉందని దానికి సంబంధించి కోర్టు నోటీసులు కూడా మాకు పంపించారని, మేము కూడా కోర్టులో లాయర్ తో ఒకాలాత్ వేయించామని, మా దగ్గర ఉన్న డాక్యుమెంట్స్ ను సమర్పించడం జరిగిందని, కోర్టు తీర్పు వచ్చేంతవరకు కట్టడాలను నిలిపివేయాలని అన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో గల 360 చదరపు గజముల స్థలమును 30 సంవత్సరాల క్రితం ఉద్యోగ, ఉపాధ్యాయులు కొనుగోలు చేయడం జరిగిందని, దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు గ్రామపంచాయతీ ఆస్తులు రిజిస్టర్లో కూడా నమోదు చేయడం జరిగిందని, అట్టి స్థలానికి సంబంధించి 2014 లో, డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ యువ కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు గాలెంక గురుపాదం ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు నెంబర్. 41062, తేదీ:13-11-2014. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అప్పటి నాంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, కె. జయకర్ లేఖ- నెంబర్. 5/2015, తేది. 16.03.2015. ప్రకారం ఉద్యోగ, ఉపాధ్యాయుల భవనం 150 చదరపు గజముల స్థలం ఉన్నదని ధృవీకరించి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వ అధికారులు కాపాడాలని, ఎలాగైనా న్యాయపోరాటం చేసి తమ ప్రభుత్వ భవన స్థలాన్ని కాపాడుకుంటామని వారన్నారు.



# అత్యధిక మెజార్టీతోప్రశ్నించే గొంతుకను గెలిపించండి

**తీన్మార్ మల్లన్న....**

**పనిచేసే వాళ్లకే పట్టం కట్టండి: జాలే నరసింహారెడ్డి....**

దేవరకొండ మే 16 (ప్రజా జ్యోతి ) దేవరకొండ పట్టణంలోని పీ పీ ఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజల గొంతుక, ప్రశ్నించే గొంతుక ఆయన తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉందని వారు పట్టా బద్రులనుదేశించి మాట్లాడారు. మల్లన్న ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం నిరుద్యోగుల కోసం రైతుల కోసం ప్రశ్నించేవాడని ఎంతోమంది ఎదురు దాడి చేసిన తట్టుకొని నిలబడగలవాడే తీన్మార్ మల్లన్న అని అన్నారు.. వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఈనెల 27న జరిగే ఎలక్షన్లో పనిచేసే వాళ్లకు పట్టం కట్టండి అని దేవరకొండ పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో జాలే నరసింహారెడ్డి మాట్లాడారు అధికారంలో లేనప్పుడు కూడా మల్లన్న ఎంతో మంది పేద ప్రజలకు విద్యార్థులకు న్యాయం చేసిండు అని గత ప్రభుత్వం మల్లన్న పై ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేసిన పేద ప్రజల ఆపద్బాంధవుడుగా ఉండేవాడని తన దగ్గరికి వచ్చిన ప్రతి ఒక్కరికి పని చేసుకుంటూ అందరి గుండెల్లో నిలిచాడని ముఖ్యంగా యువత యువకులకు జాబుల విషయంలో గత ప్రభుత్వాన్ని నిలదీసేవాడని గతంలో ఎమ్మెల్సీ ఎలక్షన్లు జరిగినప్పుడు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచాడని ఇప్పుడు మళ్లీ మల్లన్న మన ముందుకు పనిచేయడానికి కంకణం కట్టుకొని వచ్చాడని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి ఈనెల 27న రెండో నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.. అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత పై ఓటు వేయాలని కోరారు ఈ ఒక్కసారి నన్ను గెలిపిస్తే మీకోసం పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పట్టా బద్రులు తదితరులు పాల్గొన్నారు..



# మిర్యాలగూడ ఫాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ, మే 16, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గం, రూరల్ స్థాయి క్రైస్తవ ఫాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారంఎన్నుకున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని పాస్టర్స్ ఫెలోషిప్ చర్చిలో జరిగిన సమావేశంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎం.వి.శేషయ్య,ప్రభుదాస్, గౌరవ అధ్యక్షుడిగా జాన్ సుందర్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి గిద్యోన్, ట్రెజరర్ గా బాలస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రూరల్ స్థాయి పాస్టర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఉబ్బాని రవి, ఈ ఎస్ నాయక్, ఉపాధ్యక్షుడిగా సురేష్, ముఖ్య సలహాదారులుగా ముళ్ళగిరి కాంతయ్య, సంపత్, విజయ రాణి,ఫిబా లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏసుక్రీస్తు మార్గదర్శకంలో ప్రజలకు సేవ చేయాలని అన్నారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వాలు గుర్తించి పరిష్కరించాలని కోరారు. చర్చిలపైన, క్రైస్తవులు పైన జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ పాల్, అబ్రహం, శంకర్ నాయక్, సుధాకర్, ఏసు మణి, యోహాను, జాషువా తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో విద్యుత్ అధికారి



చింతపల్లి మే 16( ప్రజా జ్యోతి ) చింతపల్లి మండలంలో లంచం డిమాండ్ చేసిన విద్యుత్ అధికారిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లిలో చోటు చేసుకుంది. గ్రామ విద్యుత్ గ్రేట్ 2 అధికారి నడింపల్లి వేణు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మాటువేసి పట్టుకున్నారు. పూర్తి సమాచారం రావాల్సి ఉంది.

# జానారెడ్డి ఆశీర్వాదంతోనే ఎమ్మెల్సీ అభ్యర్థి

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

హాలియా,మే16(ప్రజా జ్యోతి) : నాగార్జునసాగర్ నియోజకవర్గ ముద్దుబిడ్డ తెలంగాణ ప్రాంత ఆశాజ్యోతి కుందూరు జానారెడ్డి సాబ్ శ్రీమతి సోనియా గాంధీని ఒప్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నేను తీన్మార్ మల్లన్న ను దీవిస్తున్న అంటేనే నేను ఈరోజు ఈ ప్రాంతానికి రావడం జరిగిందని ఖమ్మం నల్లగొండ వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. గురువారం హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో ఖమ్మం నల్లగొండ వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఉప ఎన్నికల బైపోల్ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరై మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలను నిరుద్యోగులను రైతులను క్రూరంగా హింసిస్తుంటే నిరుద్యోగుల పట్ల రైతుల పట్ల నిలబడి పది సంవత్సరాలు నిరంతరంగా పోరాడిన పోరాట యోధుడు తీన్మార్ మల్లన్న ని తెలిపారు. కెసిఆర్ నిరంకుషత్వాన్ని ఎత్తిచూపితే తీన్మార్ మల్లన్న వందల రోజులు జైల్లో పెట్టిన కూడ తలవంచకుండా ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని చెప్పారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోయి బీఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు దేశంలో లీటర్ పెట్రోల్ ధర రూ 66 ఉండే మల్ల ఈరోజు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి లీటర్ పెట్రోల్ ధర రూ 110 కు చేర్చి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పచెప్పినారని తీన్మార్ మల్లన్న విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ ఆదాయాన్ని నరేంద్ర మోడీ ఆదాని అంబానీ లకు కెసిఆర్ అల్లుడు బిడ్డలకు దోచి పెట్టారని ప్రశ్నించారు. తీన్మార్ మల్లన్న పేద ప్రజలు నిరుద్యోగులు రైతుల కోసం కొట్లాడి తీన్మార్ మల్లన్న జైలుకు పోయిండని చెప్పారు.కెసిఆర్ బిడ్డ జైలుకు ఎందుకు వెళ్లిందో చెప్పాలని



నిలదీశారు.39 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే అసెంబ్లీకి ఫోని కెసిఆర్ ఇద్దరు ఎంపీలను గెలిపిస్తే పార్లమెంటుకి పోతాడా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతుల కష్టాలను తీర్చినది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని తీన్మార్ మల్లన్న తెలిపారు.జై జవాన్ జై కిసాన్ అనే నినాదాలు పుట్టినయంటే



కాంగ్రెస్ సుపరిపాలన చూసి వెలుగులోకి నినాదాలు వచ్చినయని గర్వంగా చెప్పారు.జూన్ 4 లోపు భీఆర్ ఎస్ ఖాళీ అవుతుందని జ్యోస్యం చెప్పారు.మే27 న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,కొండేటి మల్లయ్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి రంగ సాయి రెడ్డి, జడ్పీటిసిలు అబ్బిడి కృష్ణారెడ్డి, నందికొండ రామేశ్వరి,వైస్ ఎంపీపీ మాలె అరుణ సత్యనారాయణ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,ముంగి శివ మారయ్య,కొండ శ్రీనివాస్ రెడ్డి, మజహర్ మోహినుద్దీన్ అంకతి సత్యం,నకేరేకంటి సైదులు మాదిగ, విజయ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి**

**కొండమల్లేపల్లి ఎంపీపీ**

దేవరకొండ / కొండమల్లేపల్లి ,మే 16 ,ప్రజా జ్యోతి: నల్లగొండ ,వరంగల్,ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా దేవరకొండ పట్టణంలోని పీపీఆర్ పంక్షన్ హాల్ లో దేవరకొండ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బాలు నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్,ఎమ్మెల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరయ్యారు.దేవరకొండ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొని కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని,కొండమల్లేపల్లి మండలంలో 1150 ఓట్లు ఉన్నాయని, ప్రతి ఒక్క ఓటరును నేరుగా కలిసి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తాము అని తెలిపారు.ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.బీజేపీ,బీఆర్ఎస్ అభ్యర్థులు నాయకులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పోటీగాఎక్కడా లేరన్నారు.ఎంపీ అభ్యర్థి గా రఘువీర్ రెడ్డి కోసం నిరంతరం పని చేశామని.ఇప్పుడు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించటం కోసం పనిచేసి భారీ మెజార్టీ ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఏం.ఏ సిరాజ్ ఖాన్ , పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు,జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్యా నాయక్ వివిధ మండలాల పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం

**డెంగ్యూ నివారణ ర్యాలీ తీస్తూ అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది....**

మోతె మే 16( ప్రజా జ్యోతి ): జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు నామవరం, మామిళ్ళగూడెం గ్రామాల సబ్ సెంటర్లలో గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ తీస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మమేకమై డెంగు వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి సూచించారు. డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఏడిఎస్ ఇజాప్టే(టైగర్) వద్ద కలిగే దోమ మన ఇంటి పరిసరాల్లో చిన్న చిన్న పాత్రలో స్థావరం ఏర్పాటు చేసుకుని పగటి పూట కుట్టడం జరుగుతుందని అన్నారు.వారానికి ఒకసారి ఇంటి పరిసర ప్రాంతాల్లో లార్వా ( తోక పురుగులు ) లేకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ, ఆరోగ్య సిబ్బంది నాగమణి, శ్రీదేవి, జ్యోతి, విజయశ్రీ, ఎంఎల్ హెచ్పి డాక్టర్ బిందు, ప్రశాంతి, ఏఎన్ఎంలు అలివేలు, పద్మ,ఫని జరాణి,ఆశ వర్కర్లు లక్ష్మి, నాగమణి, జానకమ్మ, ఆశాబేగం, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ డివిజన్లో 24,211మంది పట్టభద్రుల ఓటర్లు

**-ఆర్డీవో జి. శ్రీనివాసరావు**



మిర్యాలగూడ, మే 16,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ నియోజకవర్గాల్లో సుమారు 24,211 మంది పట్టభద్రుల ఓటర్లున్నారని ఆర్డీఓ జి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఈ నెల 27న జరిగే పొలింగ్ లో పాల్గొనేందుకు ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరిలో పురుషులు 15,768 మంది, మహిళా ఓటర్లు 8443 మంది వున్నారని ఆయన తెలిపారు. డివిజన్ పరిధిలో 28 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మాడ్గుల పల్లి మండలంలో 2, వేములపల్లిలో 1, మిర్యాలగూడ పట్టణం, మండలం లో 13, దామరచర్లలో 2, అడవిదేవులపల్లిలో 1, నిడమానూరులొ 2, త్రిపురారం లో 2, తిరుమలగిరి సాగర్ లో 1, హాలియాలో 2, పెద్దవూరలో 1చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, చైతన్యవంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# ఈ నెల 24, 25న యాద్గర్ పల్లి లో ఎంసిపిఐయు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు


**జిల్లా ఇంచార్జ్ వరికుప్పల వెంకన్న**

మిర్యాలగూడ, మే 16,( ప్రజా జ్యోతి ): ఎం సి పి ఐ యు జిల్లాస్థాయి శిక్షణ తరగతులను ఈ నెల 24 25 తారీకులలో మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి లో నిర్వహిస్తామని ఆ పార్టీ జిల్లా ఇంచార్జ్ వరికుప్పల వెంకన్న తెలిపారు. గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంసిపిఐయు సమావేశం ఆశీర్వాదం అధ్యక్షతన యాద్గార్ పల్లిలో జరిగిన సమావేశంలో వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణ కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. శిక్షణ క్లాసులు విజయవంతం చేయుటకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల బాధ్యతలు, పార్టీ భవిష్యత్తు కోసం జిల్లా కార్యదర్శిగా వస్కుల సైదమ్మ,పోతుగంటి కాశి జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాలని వెంకన్న ప్రకటించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య,సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్కె.నజీర్, చంద్రకళ, కిరణ్,భరత్ పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సాయి దత్త ఆశ్రమ నాగసాయి మందిర వార్షికోత్సవ వేడుకలు

మిర్యాలగూడ, మే 16,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో కొలువైన నాగ సాయి విగ్రహ ప్రతిష్ట 14 వ,వార్షికోత్సవ వేడుకలు గురువారం కన్నుల పండుగగా నిర్వ హించారు. తెల్లవారుజామున నాగసాయి విగ్రహాన్ని పంచామృత ములు, పళ్ళ రసాలతో అభిషేకం జరిపారు. అనంతరం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నరేందర్ ఆధ్వర్యంలో 21 కిలోల పూలతో సాయినాధుడికి ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం సాయినాధుడికి పల్లకి ఉత్సవం మేళ తాళాల నడుమ ఘనంగా నిర్వహించారు. పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున దంపతులు, భక్తులు పాల్గొనిపూజలు చేశారు. మధ్యాహ్నం ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట్ల నరేందర్, మట్టయ్య,సోమన్న, పందిరి సత్యనారాయణ, జగన్నాధ రావు, జానకి రాముడు , రవి కిరణ్,విక్రం,వెంకన్న, అంజిబాబు. అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, కళ్యాణి,భవాని,శారద పాల్గొన్నారు.





# వేసవిలో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలి

**చెల్లింపులలో జాప్యం వద్దు.**

**అదనపు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక.**

పెన్ పహాడ్ మండలం మే16 (ప్రజాజ్యోతి): ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ సి. హెచ్.ప్రియాంక అన్నారు. గురువారం పెన్ పహాడ్ మండలంలోని ముత్యాలమ్మ చెరువు పూడిక పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని సూచించారు. వేసవి దృష్ట్యా పనులు జరిగే ప్రాంతంలో త్రాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని , నిర్దేశించిన సమయం లోపే పనులు చేపట్టాలని , చేపట్టిన పనుల కొలతల మేరకు చెల్లింపులు జరగాలని, మస్టర్ల పరిశీలన చేసి గ్రూపులు వివరాలు తెలుసుకున్నారు.తదుపరి కూలీలతో మాట్లాడారు. తదుపరి గ్రామంలో మురికి కాలువలను పరిశీలించి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో కాలువలు, రహదారులు శుభ్ర పరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి.డి. మధుసూదన రాజు, ఎంపీడీఓ వెంకటేశ్వర రావు, ఎంపీవో నరేష్, ఏపీఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# గాలయ్య మృతి పార్టీకి తీరని లోటు

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు**



పెన్ పహాడ్ ప్రతినిధి మే 16(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేర్ల గాలయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో గాలయ్య చాలా చురుకుగా ఉండేవాడని పార్టీ కార్యక్రమాలలో పాల్గొని ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వీసు వైరు తేలి ఉన్న పట్టించుకోని అధికారులు

**ఎన్ ఎస్ యు ఐ మునగాల మండల అధ్యక్షులు గోగుల లక్ష్మణ్.**

మునగాల మే 16 (ప్రజా జ్యోతి): మునగాల మండలం సీతానగరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పక్కన సిసి రోడ్ పై ఉన్న విద్యుత్ స్తంభానికి సర్వీస్ వైర్ లీడ్స్ తేలి ఉండడంతో ఎవరైనా తెలిసి తెలియక పట్టుకుంటే ఇబ్బంది జరిగే అవకాశం ఉందని వెంటనే అధికారులు స్పందించి దానికి మరమ్మత్తులు చేయాలని ఎన్ ఎస్ యు ఐ మునగాల మండల అధ్యక్షులు గూగుల్ లక్ష్మణ్ అధికారులను కోరారు.



# స్థానిక సమరానికి గెట్ రెడీ!

**కేడర్‌కు కాంగ్రెస్ దిశానిర్దేశం**




నిడమనూరు,మే16(ప్రజాజ్యోతి):స్థానిక సంస్థల ఎన్నికలకు రెడీగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఆ కేడర్‌కు సూచించింది. ఇప్పటికే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించామని, స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ ఆదేశాలిచ్చింది. జూన్ చివరి వారంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉండొచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన కాంగ్రెస్, అందుకు అనుగుణంగా తగిన విధంగా ప్రిపేర్ అవ్వాలని పార్టీ నేతలకు వివరించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని నొక్కి చెప్పింది. రాష్ట్రంలో పవర్‌లో ఉండటమే కాకుండా, ఎక్కువ ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, స్థానిక సంస్థల్లోనూ అత్యధిక మంది కాంగ్రెస్ క్యాండిడేట్స్‌ను గెలిపించి ప్రజలకు అండగా ఉండాలని రాష్ట్ర పార్టీ వివరించింది.

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు, లోక్‌సభ ఎంపీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే నేతలకు అన్ని విధాలుగా అండగా ఉంటారని టీపీసీసీ భరోసా కల్పించింది. గడిచిన పదేళ్లుగా స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత లేకపోవడంతో గ్రౌండ్ కేడర్ ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తమ దృష్టిలో ఉన్నదని, ఇప్పుడు మీకు మంచి అవకాశం వచ్చిందని టీపీసీసీ స్థానిక కేడర్‌కు వెల్లడించింది. దీంతో ఒక వైపు పార్టీని బలోపేతం చేస్తూనే, ప్రభుత్వ పాలన సజావుగా జరిగేందుకు సహకరించాలని పార్టీ కోరింది.

**-పని చేసినోళ్లకే...**

పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్‌కు అండగా నిలిచోళ్లు, ఇటీవల జరిగిన అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన కీలక కేడర్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగంలోకి దించాలని పార్టీ ఆలోచిస్తున్నది. ఇదే అంశంపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు బహిరంగంగానే పేర్కొన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే నేతలను ఎంపిక చేస్తామని గతంలో వెల్లడించారు. ఇప్పుడు అదే విధానంలో స్థానిక సంస్థల అభ్యర్థుల ఎంపిక ఉండనున్నట్లు తెలుస్తోన్నది.

ఆయా జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీ చేయాలని ఆసక్తితో ఉన్న నేతలు, పార్టీ కోసం పనిచేసిన వ్యక్తుల వివరాలను వెంటనే రాష్ట్ర పార్టీకి పంపించాలని టీపీసీసీ అన్ని జిల్లాల డీసీసీలకు సూచించింది. అయితే అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక తరహాలోనే అభ్యర్థులను ఫిల్టర్ చేయనున్నట్లు సమాచారం. పోటీకి ఆసక్తితో ఉన్నోళ్లతో దరఖాస్తు చేయించి, ఆ తర్వాత రాష్ట్ర టీపీసీసీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సహకారంతో క్యాండిడేట్లను సెలక్ట్ చేసే అవకాశం ఉన్నది. ఈ మేరకు జిల్లాల్లోనూ సెలక్షన్ కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ ఆలోచిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తర్వాత ఈ ప్రాసెస్ మొదలు కానునని రాష్ట్ర పార్టీకి చెందిన పలువురు పేర్కొంటున్నారు .



# సన్స్ రెస్టారెంట్ లో డబ్బులు దొంగలించిన దొంగ అరెస్టు

మఠంపల్లి మే 16 ప్రజా జ్యోతి : మఠంపల్లి స్థానిక ఎస్సై రామాంజనే యులు తెలిపిన వివరాల ప్రకారం మే 10న సన్స్ రెస్టారెంట్ నందు క్యాషియర్ గా పని చేయు దేశబోయిన సంధ్య భర్త శివ అనునమే రెస్టారెంట్ లోని కౌంటర్ నందురూ. 2,00,000/- పెట్టి తాళం వేసి రెస్టారెంట్ మూసివేసి ఇంటికి వెళ్లగా గుర్తు తెలియని దొంగలు మే 9 న రాత్రి సమయంలో రెస్టారెంట్ లోకి ప్రవేశించి తాళాలు పగులగొట్టి రెండు లక్షల రూపాయల డబ్బులను దొంగిలించుకుని పోయినారు అని క్యాషియర్ స్థానిక ఎస్సైకి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి, దర్యాప్తులో బాగంగా గురువారం ఉదయం మట్టపల్లి గ్రామం వద్ద ఉన్న వై జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నేరస్తుడు అయిన రామవాత్ సైదులు ఏ బానోతు సైదులు తండ్రి గిండా ఏ రాముడు,వయస్సు 24 సంవత్సరాలు,కులం లంబాడ, వృత్తి కూలీ,గ్రామం సీతారాంపురం, మిర్యాలగూడ,ప్రస్తుతం మట్టపల్లి గ్రామం మట్టంపల్లి మండలం పట్టుబడినాడు అతను నేరాన్ని ఒప్పోకొని మే 9 అర్థరాత్రి సమయంలో ఇనుప రాడ్డు,స్క్రూ డ్రైవర్ తో రెస్టారెంట్ లోకి ప్రవేశించి కౌంటర్ ను పగులగొట్టి అందులో ఉన్న డబ్బులు మొత్తం దొంగిలిచుకొని పోయినాను అని ఒప్పుకొని అందులో రూ.16,000/- లను అతని విలాసాలకు వాడుకున్నాను అని ఒప్పుకొన్నాడు. మిగిలిన డబ్బులు రూ.1,84,000/- ను నేరస్తుని వద్ద స్వాదీనం చేసుకొని కోర్టువారి ముందు హాజరు పరచనైనది.ఇట్టి నేరస్తుడు గతంలో మోటార్ సైకిల్ దొంగతనాలను చేసి హైదరాబాద్ లోని వివిధ పోలీస్ స్టేషన్ లయందు మొత్తం 22 కేసులలో ఉండడం వలన చెర్లపల్లి జైలు నందు మూడు సంవత్సరములు జైలు చేసినాడు, గత ఏడూ నెలల క్రితం జైలు నుండి వచ్చి మట్టపల్లి నందు ఉంటూ ఈ నేరానికి పాల్పడినట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

# ధాన్యం మార్కెట్ కేంద్రాల్లో రోజుకు రెండు లారీలు లోడ్ చేసి 24 గంటల్లో అన్లోడ్ చేయాలి

రామన్నపేట మే 16 ప్రజా జ్యోతి: మండల పరిధి దుబ్బాక గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు పిఎసిఎస్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గుండాల అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ఇన్చార్జి కడారి వెంకటేష్‌హాకలిసి ధాన్యం కొనుగోలు పిఎసిఎస్ సెంటర్ సెంటర్ ను సందర్శించి రైతులను అక్కడి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెంటర్లు ప్రారంభించి రెండు నెలలు కావస్తున్న ఇప్పటివరకు సక్రమంగా కాంటాలు కాకపోవడం బార్ధాన్ అందుబాటులో లేకపోవడం,వడ్లు లోడు అయినా,అన్లోడ్ కాకుండా,అన్లోడ్ అయిన వారానికి,ఒడ్లు షార్ట్ వచ్చినవి అని రైతులకు చెప్పి యంత్రాంగం నానా ఇబ్బందులకు గురి చేస్తుందని చెప్పి రైతులు ఆరోపించారు రోజుల తరబడి రైతులు వడ్ల కుప్పల కావాలి ఉండవలసి వస్తుంది రైతుకు పట్టాల కిరాయి భారం అవుతుంది ఇప్పటికే వడ్ల రాసి కుప్పలు ఎండకు ఎండి వానకు తడిసి ఒడ్లు మొలకలు రావడం జరిగింది ఇప్పటికే సీజన్ ప్రారంభమై దున్నకాలు మొదలైనవి ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు వేగం పెంచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య,కిసాన్ మోర్చాపఉమండల ఉపాధ్యక్షులు గట్టు బాల్ రెడ్డి, క్యాస సత్యనారాయణ మామిండ్ల కృష్ణ, రాపోలు రమేష్,మండల ప్రధాన కార్యదర్శి సింగం లింగస్వామి, హనుమంతరావు, బాత్క అశోక్, గుడాల మహేందర్, జలక వీరేశం, శుభకూటి కృష్ణమాచారి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, రైతులు వీరస్వామి మల్లారెడ్డి, బిక్షం లింగారావు, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

మునగాల మే 16 (ప్రజా జ్యోతి): మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన విన్నపురెడ్డి సుధాకర్ రెడ్డి-జ్యోతి దంపతుల కుమార్తె వినీలాక్షిత పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు, అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినిలాక్షిత మాట్లాడుతూ నా పుట్టినరోజు ను ఇలా జరుపుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇలా అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఆమె అన్నారు.



# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలి

**కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలి...**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...**



దేవరకొండ మే 16 (ప్రజా జ్యోతి )నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఏనుగుల రాకేశ్ రెడ్డి ని గెలిపించాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.....కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు కావాలి అని ఆయన అన్నారు.రెండు లక్షల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలంటే.. ప్రశ్నించే రాకేష్ రెడ్డి లాంటి ఉత్సాహవంతుడు, యువకుడైన వ్యక్తి శాసనమండలికి ఎన్నిక కావాలి ఆయన కోరారు. రాకేశ్ రెడ్డి సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన రాకేశ్ రెడ్డి.. బిట్స్ పిలానీలో మాస్టర్ మేనేజ్‌మెంట్ స్టడీస్, మాస్టర్స్ ఇన్ ఫైనాన్స్ పూర్తి చేశారు. సిటీ బ్యాంక్ మేనేజర్‌గా, జేపీ మోర్గాన్, ఫేస్‌బుక్ లాంటి పలు అంతర్జాతీయ కార్పోరేట్ కంపెనీల్లో బెంగళూరు, అమెరికాలలో ఏడేళ్ల పాటు ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు చేసిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో రాజకీయాల్లోకి ప్రవేశించారు అని ఆయన తెలిపారు.రాకేష్ రెడ్డి అనేక ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లోకి చొచ్చుకెళ్ళారు అని,ఉన్నత విద్యావంతుడు, మంచి వాగ్ధాటి, రాకేష్ రెడ్డిని గెలిపించాలని అని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రెగటి మల్లికార్జున్ రెడ్డి,ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, వేలుగురి వల్లపు రెడ్డి, రమావత్ దస్రు నాయక్, లోకసాని తిరుపతయ్య, గాజుల ఆంజనేయులు, నట్వ గిరిధర్, కేసని లింగా రెడ్డి,బొయపల్లి శ్రీనివాస్ గౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్, కేతవత్ శంకర్,జర్పుల లోక్య నాయక్,కేతావత్ రవీందర్, రమావత్ తులిసిరము,వాడిత్య బాలు, వింజమూరి రవి, దండేకర్ ప్రసాద్,గాజుల రాజేష్, పొట్ట మదు, నల్లగసు సత్యనారాయణ, బాబా,మురళి, సురేష్,జమిర్,అంజి, తదితరులు ఉన్నారు.

# అంగోత్ తండా లో జరిగిన దారుణ హత్య కేసును చేదించిన కొండమల్లేపల్లి పోలీసులు

కొండమల్లేపల్లి ,మే 16, ప్రజా జ్యోతి : కొండమల్లేపల్లి మండలంలోని అంగోత్ తండా లో 08.05.2024 రోజు అర్ధరాత్రి సమయంలో జరిగిన హత్య కేసును మృతుడి భార్య అంగోత్ బుజ్జి ఫిర్యాదు మేరకు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ పరిశోధన ప్రారంభించారు. నేరపరిశోదనలో భాగంగా సిడియర్ మరియు సాక్షుల వాంగ్మూలం ఆధారంగా నిందితులు అంగోత్ బాలు మరియు అంగోత్ తేజ లు నేరాన్ని చేశారని ఒప్పుకున్నారు.పోలీసు వారు ఈ కేసు ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని సీఐ ధనుంజయ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి ఎస్సై మరియు గుడిపల్లి ఎస్సై లను రెండు టీములుగా ఏర్పాటు చేశారు.ఈరోజు ఉదయం నిందితుడు ఆంగోతు బాలును మల్లేపల్లి రామాలయం దగ్గర పట్టుబడి చేసి విచారించగా అతను మరియు అతని బాబాయ్ కొడుకు అయినటువంటి తేజలు కలిసి రెండు గోడ్డలతో ఇద్దరు తలపై నరకడం వలన చనిపోయినాడు నేరాన్ని ఒప్పుకున్నారు. నేరానికి గల కారణాన్ని తెలుసుకోగా మృతుడు అతని తమ్ముడుతో కలిసి మార్చి నెలలో ముద్దాయిని కొట్టడం జరిగింది అదేవిధంగా వారికి గెట్ల విషయంలో భూతగాదాలు వున్నాయి. వాటిని



మనసులో ఉంచుకొని ఎలాగైనా జగ్రును చంపాలని నిర్ణయించుకుని పథకం ప్రకారం మల్లేపల్లి సంతలో రెండు గొడ్డళ్లను కొనుగోలు చేసి ఎనిమిదో తారీకు అర్ధరాత్రి మృతుడు తన ఇంటి ముందు నిద్రపోవుచుండగా ఇంట్లో ఎవరు లేనిది గ్రహించి ఇదే అదునుగా భావించి పథకం ప్రకారం వాళ్లు తెచ్చుకున్నటువంటి గొడ్డలను తీసుకొని వెళ్లి మృతుని యొక్క తలభాగంపై కొడితే చనిపోతాడు అని తెలుసుకుని ఇద్దరు మృతుడిని విచక్షణరహితంగా నరికి మృతిని వెనక పొలాల గుండా వెళుతూ గొడ్డల్లు దొరికితే మనల్ని పోలీసులు పట్టుకుంటారని అట్టి గొడ్డల్లను పక్క పొలంలోని



బోరుబావిలో పడేవేసి వెళ్ళినారు. పోలీసు వారు ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించి ఇట్టి ముద్దాయిలను పట్టుబట్టి చేయడంతో పాటు వాళ్లు చంపడానికి ఉపయోగించుకున్నటువంటి గొడ్డలల్లు బోరుబావి నుండి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి స్వాధీనపరచుకోవడం జరిగింది. అదేవిధంగా నేరస్తుని అంగోత్ బాలు ని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచడం జరిగింది. బాల నేరస్తుడు అయిన అంగోత్ తేజ పట్టుకోవడానికి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది.

ఇట్టి కేసును ఛేదించిన కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, మరియు మల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి మరియు గుడిపల్లి ఎస్సై నర్సింలు మరియు క్రైమ్ పార్టీ మోహన్ నాయక్, భాస్కర్, సత్యనారాయణ, గురువారెడ్డి, రవి, సైదులు లను దేవరకొండ డి.ఎస్. పి గిరిబాబు అభినందించారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్ల పాత్ర కీలకం

**-తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్**



హుజూర్ నగర్, మే 16 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం గురువారం హుజూర్ నగర్ పట్టణంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 27 న జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రైవేటు టీచర్ల ఓట్లు కీలక పాత్ర పోషించనున్నాయి అని పట్టభద్రుల ఓటర్లలో లక్ష మంది పైగా ప్రైవేట్ టీచర్ల కుటుంబాలే ఉన్నాయని, కానీ ప్రైవేట్ టీచర్లకు ఎలాంటి సహాయం అందట్లేదని అన్నారు. భారతదేశం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యల్లో నిరుద్యోగ సమస్య ప్రధానమైనది. డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయ శిక్షణ బి.ఈడి , డి.ఈడీ వంటి ఉన్నత విద్యను అభ్యసించిన నిరుద్యోగులు పట్టభద్రులు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో ప్రైవేటు ఉపాధ్యాయులుగా చాలీచాలని జీతంతో విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులు వారికి వచ్చే జీతాలు వారి జీవితాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా నాణ్యమైన భోజనం కూడా చేయడం లేదు. వారి ఇంటి అద్దెలు, పిల్లలు చదువులు, వైద్య ఖర్చులు, కరెంటు బిల్లులు, నిత్య అవసరాలకు కూడా జీతాలు సరిపోవడం లేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో మాకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా మాకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ఉచిత వైద్య, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి , మహాలక్ష్మి పథకాలు కల్పించాలి. ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రతి డీఎస్సీలో కొన్ని పోస్టులను కేటాయించాలి. విద్యాశాఖ ద్వారా ప్రైవేటు ఉపాధ్యాయులకు వేతన కమిషన్ను ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయుల శాసన మండల సభ్యులకు కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ ఎన్నికల ఓటర్ హక్కు కల్పించాలని నాగరాజు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సింగం నాగమణి, పయ్యావుల ప్రకాష్, మన్నెం నాగరాజు, పిల్లి ఆనంద్ కుమార్, కృష్ణకుమారి, నలబోలు భూపాల్ రెడ్డి, పింగళి నర్సిరెడ్డి, విజయ్ కుమార్, జె.సతీష్, అనుష, నాగ వీర, నవీన్, వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకుపల్లి రామలింగమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేత



నార్కట్ పల్లి మే 16 (ప్రజా జ్యోతి): నార్కట్పల్లి పట్టణానికి చెందిన చెరుకుపల్లి రామలింగమ్మ మృతి చెందగా, మరణ వార్త విన్న నకిరేకల్ శాసనసభ్యులు మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు 10000 రూపాయల ఆర్థి క సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట (మాజీ) జెడ్పి టిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు గౌడ్, మేఘనాధం తదితరులు పాల్గొన్నారు.

## గుండెపూరి నాగమ్మ మృతి బాధాకరం


**వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య.**



మునగాల మే 16 (ప్రజా జ్యోతి): గండెపూరి నాగమ్మ మృతి బాధాకరం అని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన గుండెపూరి నాగమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందడం జరిగింది.గురువారం ఆమె దశదిన కర్మ కు వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపూరి నాగమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొల్లిశెట్టి వెంకయ్య,కొల వెంకన్న,వల్లోజ్ శీను, యాదగిరి, కుటుంబ సభ్యులు గుండెపూరి రాజ్ కుమార్, వెంకన్న, బంధువులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి

**సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ.**



మునగాల మే 16 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పథకాల హామీలతో అధికారం లోకి వచ్చింది. అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన ప్రతి హామీని డిసెంబర్ 9వ తారీఖు లోపు అమలు చేస్తామని, తదుపరి 6 గ్యారంటీలకు చట్టబద్ధత చేసి అధికారం చేపట్టిన వంద రోజులలో పూర్తిస్థాయిలో అమలు చేస్తామని చెప్పిన తదుపరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ వల్ల పథకాలు అమలు చేయడానికి అడ్డంకి ఏర్పడింది. ఇప్పుడు ఎన్నికలు ముగియడంతో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే పూర్తిస్థాయిలో అమలవుతుందని, మిగిలిన గ్యారెంటీలు 500 కే గ్యాస్ సబ్సిడీ చాలామందికి అందలేదని, 200 యూనిట్లలోపు అర్హులైన వారికి గృహ జ్యోతి పథకం పూర్తిస్థాయిలో అందరికీ అందడం లేదని, వృద్ధులకు వితంతువులకు. 4000 పెన్షన్, ప్రతి అర్హత కలిగిన మహిళలకు 2500, రైతులకు 500 బోనస్, రెండు లక్షల రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, అర్హులైన విద్యార్థులకు స్కూటీలు, వికలాంగులకు పెంచుతాను అన్న ఆసరా పెన్షన్ అమలు కాకపోవడం,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు అలాగే ఈటీవల ఏర్పాటు చేసిన వివిధ కులాలకు కార్పొరేషన్ లకు నిధులు కేటాయించకపోవడం , కుల గణన చేపట్టకుండా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావడం ఇలా ఇంకా ఎన్నో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి అర్హులైన పేదలకు అండగా నిలవాలని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు.